# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 257 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | అక్టోబర్ | 26-10-2024 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





## సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

- ఆరు నెలలపాటు పదవిలో కొనసాగున్న ఖన్నా

న్యూఢిల్లీ,
భారత సుప్రీం తదుపరి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకానికి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఆయన ఈ నెల 11న బాధ్యతలు చేపడతారు. కేవలంఆరు నెలలు మాతరమే పదవిలో -మిగతా 2 లో



## మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

- ఇకముందు ఇలాంటి వ్యాఖ్యలు చేయొద్దు
- పరువు నష్టం కేసు విచారణ వచ్చే నెల 21కి వాయిదా

హైదరాబాద్,
మంత్రి కొండా సురేఖకు నాంపల్లి కోర్టు మొట్టికాయలు వేసింది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన రూ.100 కోట్ల పరువునష్టం కేసులో మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని మండిపడింది. ఓ బాధ్యత కలిగిన మహిళా మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం ఆశ్చర్యాన్ని కలిగించిదని వ్యాఖ్యానించింది. అలాంటి వ్యాఖ్యలు సమాజంలో చెడు ప్రభావాన్ని చూపుతాయని తెలిపింది. ఆమె వ్యాఖ్యలను మీడియా, సోషల్ మీడియా, యూట్యూబ్, ఫేస్‌బుక్, గూగుల్ ఎ÷-లాట్‌ఫామ్‌ల నుంచి తొలగించాలని ఆదేశించింది.

-మిగతా 2 లో

## సుందరీకరణకు ఓకే...

# ఇళ్ల కూల్చివేతలకు నో

### పేదల ఇళ్ల జోలికి వస్తే ఖబర్దార్




- మూసీ సుందరీకరణ పేరుతో స్కామ్
- సుందరీకరణతో డబ్బులు దండుకునే యత్నం
- బిఆర్ఎస్ బాటలోనే రేవంత్ సర్కార్
- రాబర్ట్ వాద్రాకు ప్రాజెక్ట్ కట్టబెట్టే యత్నం
- మూసీ బాధితులకు మద్దతుగా ధర్నాలో బిజెపి నేతల విమర్శలు

హైదరాబాద్,అక్టోబర్25(ఆర్ఎన్ఎ): మూసీ సుందరీకరణకుతాము వ్యతిరేకం కాదని,మూసీ పరివాహకంలో పేదలను తరిమివేయడాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని బిజెపి స్పష్టం చేసింది. పేదలకు అన్యాయం జరగకుండా మూసీ సుందరీకరణ -మిగతా 2 లో



## కరెంట్ ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

- కాంగ్రెస్ పది నెలల పాలనలో మళ్లీ పాతరోజులు
- ఛార్జీల పెంపు ప్రతిపాదనలను తిరస్కరించండి
- ఇఆర్‌సి బహిరంగ విచారణలో కెటిఆర్ వినతి

రాజన్నసిరిసిల్ల,
కరెంట్ ఛార్జీల పెంపు కారణంగానే తెలంగాణ ఉద్యమం పుట్టిందని కేటీఆర్ గుర్తు చేశారు. ఆనాడు ఛార్జీలు పెంచితేనే కేసీఆర్ ఉద్యమం మొదలుపెట్టారని తెలిపారు. మళ్లీ కాంగ్రెస్

-మిగతా 2 లో



## ఫ్యూచర్ సిటీ ప్లాన్ తో

# బీజేపీలో వణుకు!

**మోడీ ప్రజలకు చేసిందేం లేదు**

- హైదరాబాద్‌లో గాంధీ ఐడియాలజీ సెంటర్ ఏర్పాటు
- పటేల్ విగ్రహంలా బాపూఘాట్‌లో గాంధీ విగ్రహం
- గుజరాత్ కు... తెలంగాణ పోటీ అని కేంద్రం భయపడుతోంది
- అందుకు తెలంగాణకు అన్ని విధాలా సహాయ నిరాకరణ
- నిధులేమో ఉత్తరాది వాళ్లకు... రిక్తహస్తాలేమో దక్షిణాదికి
- దక్షిణాది రాష్ట్రాలపై ఎన్డీయే సర్కార్ వివక్ష
- ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి

-హైదరాబాద్
ప్రధాని మోడీ దేశ ప్రజలకు చేసిన మేలు ఏమీ లేదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి విమర్శించారు. పార్టీలను చీల్చడం, భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం తప్ప ఆయన హయాంలో దేశంలో జరిగిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. భారతదేశంలో ఉత్తర, దక్షిణ భారతదేశాలు అనే విభజన తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని -మిగతా 2 లో



## నేడు కేబినెట్ భేటీ

- రైతు రుణమాఫీ, రైతు భరోసాపైనే ప్రధాన చర్చ
- సంక్షేమ, అభివృద్ధి పథకాలపై కసరత్తు

హైదరాబాద్
సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం మధ్యాహ్నం జరగనున్న భేటీలో పలు అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలు, రుణమాఫీ, రైతుభరోసా విధి విధానాలతో పాటు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు, ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాలు, అవినీతి ఆరోపణలపై కొనసాగుతోన్న -మిగతా 2 లో

## హైదరాబాద్‌లో పోలీస్ కుటుంబాల ఆందోళన



- సచివాలయం ముందు ధర్నాకు యత్నం
- ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేయాలి
- అడ్డుకుని పంపించేసిన పోలీసులు

హైదరాబాద్,
పోలీస్ కానిస్టేబుల్ భార్యల ముట్టడితో సచివాలయం వద్ద ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. 'ఏక్ పోలీస్ ఏక్ స్టేట్' విధానం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పోలీసు కానిస్టేబుల్ భార్యలు శుక్రవారం నాడు -మిగతా 2 లో

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

- జర్మనీ పారిశ్రామికవేత్తలకు ప్రధాని మోడీ ఆహ్వానం

న్యూఢిల్లీ:
భారత్‌లో పెట్టుబడులు పెట్టాల్సిందిగా జర్మనీ పారిశ్రామికవేత్తలను ప్రధాని మోడీ ఆహ్వానించారు. పెట్టుబడులు పెట్టేందుకు భారత్ కన్నా మెరుగైన ప్రాంతం లేదని చెప్పారు. భారత్ అభివృద్ధి పయనంలో చేతులు కలిపేందుకు ఇది సరైన సమయమని పిలుపునిచ్చారు. జర్మనీ బిజినెస్‌లకు సంబంధించి 18వ ఆసియా-పసిఫిక్ సమావేశంలో -మిగతా 2 లో



# ఫ్యూచర్ సిటీ ప్లాన్ తో బీజేపీలో వణుకు!

(మొదటి తరువాయి)

ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారంనాడిక్కడ జరిగిన ఏబీపీ సదరన్ రైజింగ్ సమ్మిట్‌లో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని, ప్రసంగించారు. కాంగ్రెస్ హయాంలో అనేక ప్రాజెక్టులు నిర్మాణమయ్యాయని వివరించారు. దేశంలో కాంగ్రెస్, యూపీఏ హయాంలో అనేక విప్లమాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు. గతంలో ఉత్తర భారతదేశం నుంచి ప్రధాని అయితే, దక్షిణ భారతం నుంచి రాష్ట్రపతిని చేసే సంప్రదాయాన్ని కాంగ్రెస్ పాటించిందనీ, ప్రధాని మోడీ ఈ సంప్రదాయాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఎన్డీయే ప్రభుత్వ హయాంలో దక్షిణాది నుంచి పెద్ద ఎత్తున పన్నులు తీసుకుంటున్నారనీ, కానీ తిరిగి ఇస్తున్నది చాలా స్వల్పమని చెప్పారు. కేంద్రానికి దక్షిణాది రాష్ట్రాల నుంచి ఒక రూపాయి పంపిస్తే, కేవలం 40 పైసలు మాత్రమే తిరిగి వెనక్కి వస్తున్నాయన్నారు. ఉత్తరప్రదేశ్ నుంచి పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి వెళ్తే ఏడు రూపాయలు, బీహార్‌కు రూ.6 వెనక్కి వస్తున్నాయని ఉదహరించారు. హైదరాబాద్‌లోని బాపూఘాట్‌ను అంతర్జాతీయ



స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూ ఘాట్ ఉన్నదనీ, గుజరాత్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహంలా బాపూఘాట్‌లో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీఆర్ఎస్, బీజేపీ వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకున్నారనీ, తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే ఎందుకు అడ్డుపడుతున్నారని ప్రశ్నించారు. ఫ్యూచర్ సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రాడార్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతి సాధించి గుజరాత్‌కు పోటీ ఇస్తుందనే భయం బీజేపీకి ఉందనీ, దానికి బీఆర్ఎస్ వత్తాసు పలుకుతున్నదని అన్నారు. పదేండ్లు ప్రభుత్వాన్ని నడిపిన మాజీ సీఎం కేసీఆర్ పదిసార్లు కూడా సెక్రెటేరియట్‌కు రాలేదనీ, ప్రతిపక్ష హౌదా ఇస్తే పది నిమిషాలు అసెంబ్లీలో కూర్చుని వెళ్లిపోయారని విమర్శించారు. ఆయనకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదన్నారు. ఆయనకు ప్రజలు ఇచ్చిన తీర్పు నచ్చకుంటే ఇంట్లో కూర్చోవాలనీ, ప్రభుత్వాన్ని పనిచేయనివ్వాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం చెందిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ప్రజల ఆలోచనలు పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హౌదా కూడా దక్కదనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సర్కార్‌ను పడగొట్టాలని అనుకుంటే, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలే స్వయంగా తనకు మద్దతుగా నిలిచారని చెప్పారు.

# నేడు కేబినెట్ భేటీ

(మొదటి తరువాయి)

విచారణలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. వీటితో పాటు అసెంబ్లీ సమావేశాలు, బడ్జెట్ రూపకల్పన, పంటల బీమాపైనా మంత్రుల బందం చర్చించనుంది. ఆగస్టు 15లోగా పంట రుణాల మాఫీ చేస్తామంటూ సీఎం ప్రకటించిన నేపథ్యంలో,ప్రధానంగా ఇదే అంశంపై క్యాబినెట్‌లో చర్చించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది. రుణమాఫీకి సుమారు రూ.30వేల కోట్లు, రైతుభరోసాకు మరో రూ.7వేల కోట్లు అవసరమవడంతో, నిధుల సేకరణ ఎలా అనే అంశంపై కేబినెట్‌లో చర్చించి కీలక నిర్ణయం తీసుకోనున్నారు. రైతులతో ముడిపడి ఉన్న ఈ రెండు అంశాలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకోవడంతో సాధ్యమైనంత త్వరగా వీటిని అమలు చేసి ప్రతిపక్షాల విమర్శలకు చెక్ పెట్టాలని అధికార కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ముందు ఏకకాలంలో, ఏక మొత్తంలో రైతులు తీసుకున్న రూ.2లక్షల వరకు రుణాలన్నీ ఎలాంటి షరతులు లేకుండా మాఫీ చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా రుణమాఫీ విషయంలో కొందరిని మినహాయించాలని నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పీఎం కిసాన్, ప్రధాన మంత్రి బీమా యోజన పథకంలో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌కం ట్యాక్స్ చెల్లించే వారు, ఉద్యోగులకు దీని నుంచి మినహాయింపు ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో .రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇదే ఆలోచనతో ఉన్నట్టు తెలిసింది. రుణమాఫీ పథకానికి ఎప్పటి నుంచి కట్ ఆఫ్ డేట్‌ను నిర్ణయించాలి, ఇంకా ఎలాంటి నిబంధనలు విధించాలన్నదానిపై కసరత్తు చేస్తున్నారు. దీనిపై క్యాబినెట్ భేటీలో కూలంకషంగా చర్చించి, మంత్రుల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలని సీఎం ఆలోచిస్తున్నారు. అలాగే అసెంబ్లీ వర్షాకాల సమావేశాలను నిర్వహించాల్సి ఉన్నందున ప్రారంభ తేదీని ఖరారు చేయనున్నారు. ఇప్పటికే ఫిబ్రవరిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వం ఈ సమావేశాల్లో పూర్తిస్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టేందుకు సమాయత్తమవుతోంది. ఎన్నికల కోడ్ అనంతరం జరుగుతున్న ఈ భేటీలో వివిధ పథకాలకు, అభివృద్ధి పనులకు కేటాయింపులు, సమావేశాల నిర్వహణ, అధికార చిహ్నం, పార్లమెంట్ సెగ్మెంట్‌కో జిల్లాగా, 17 జిల్లాలకు కుదింపు, రాష్ట్ర విభజన అంశాల్లోని 9, 10 షెడ్యూల్‌కు సంబంధించిన ఆస్తులపైనా చర్చించన్నుట్టు సమాచారం. గవర్నర్ సంతకమయినా సాంకేతిక సమస్యతో బ్రేక్ పడ్డ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగుల విలీనంతో పాటు ఏపీ తెలంగాణ ఉద్యోగుల అంశాల గురించి ఈ భేటీలో చర్చించే అవకాశముంది. ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాలను కుదిపేస్తోన్న ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో వచ్చిన అవినీతి, ఆరోపణలు, చత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ల వ్యవహారంలో వెలుగుచూసిన కుంభకోణంపై కొనసాగుతోన్న విచారణలు, కేంద్ర నివేదికల ఆధారంగా మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు గత ప్రభుత్వంలో ఆయా శాఖలకు వ్యవహరించిన మంత్రులు, అధికారులపై తీసుకోవాల్సిన చర్యల గురించీ ఈ భేటీలో చర్చించే అవకాశాలున్నట్టు తెలుస్తోంది.

# కరెంట్ ఛార్జీలే తెలంగాణ ఉద్యమ పునాది

(మొదటి తరువాయి)

అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే అదే పరిస్థితి తేవటం శోచనీయమని అన్నారు. ఈఆర్సీ ఛైర్మన్ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని.. ఈ ప్రాంత బిడ్డగా తెలంగాణ ప్రయోజనాలకు నష్టం చేకూర్చే ప్రతిపాదనలను తిరస్కరించాలని మిమ్మల్ని కోరుతున్నా అని అన్నారు. విద్యుత్ వ్యాపార వస్తువుగా చూడవద్దని.. రాష్ట్ర ఆర్థిక ప్రగతికి చోదక శక్తిగా భావించాలని కోరారు. విద్యుత్ ఛార్జీల పెంపునకు సంబంధించి ఈఆర్సీ సిరిసిల్లలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా నియోజకవర్గంలోని సెస్ అనేది చాలా ప్రతిష్టాత్మక సంస్థ అని కేటీఆర్ తెలిపారు. దేశంలో సహకార రంగంలో ఉన్న చాలా తక్కువ విద్యుత్ సంస్థల్లో సెస్ ఒక్కటి అని చెప్పారు. మా నేతృత్వంలోని ఇక్కడి సెస్ పాలక వర్గం బ్రహ్మాండంగా పనిచేస్తోందని అన్నారు. డిస్కంలతో పోల్చితే మా సెస్ పనితీరు 100 శాతం మెరుగు అని గర్వంగా చెబుతున్నా అని అన్నారు. గతంలో సెస్ ను రాష్ట్ర ప్రభుత్వంలోని సంస్థల్లో కలపాలని ప్రయత్నిస్తే ఇక్కడి ప్రాంత వాసులు వ్యతిరేకించారని గుర్తుచేశారు. వ్యవసాయ విద్యుత్‌ను 5 నుంచి 7.5 హెచ్‌పీకి పెంచాలని.. 7.5 హెచ్‌పీకి సబ్సిడీ ఇవ్వాలని కోరారు. గతంలో ఎన్‌పీసీడీఎల్ సగటు ధర నిర్ణయించేదని.. కానీ ఆ తర్వాత బల్క్ సప్లయ్ టారిఫ్ ఆధారంగా నిర్ణయిస్తోందని.. సర్ ఛార్జీ కూడా అమలు చేస్తున్నారని తెలిపారు. సెస్ ను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పరిపుష్టమైన సబ్సిడీ ఇస్తూ ఎప్పటికప్పుడు ఆ డబ్బు ప్రభుత్వం నుంచి సంస్థకు వచ్చే విధంగా గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంత శాసనసభ్యునిగా నేతన్నల సమస్యలు తెలిసిన వ్యక్తిగా మిమ్మల్ని విజ్ఞప్తి చేస్తున్నా అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన నాడు మనం తీవ్రమైన విద్యుత్ కొరతతో ఉన్నామని కేటీఆర్ అన్నారు. పారిశ్రామికవేత్తలు పవర్ హాలిడేస్ వద్దని ఇందిరా పార్క్ వద్ద ధర్నాలకు దిగిన పరిస్థితి ఉండేదని.. మరోవైపు రైతులు కరెంట్ లేక తీవ్ర నిరాశలో ఉన్న పరిస్థితి ఉందని గుర్తు చేశారు. సిరిసిల్లలో కూడా పవర్ లూమ్ పరిశ్రమ కరెంట్‌తోనే ముడిపడి ఉందన్నారు. ఇక్కడ కూడా కరెంట్ లేక ఎంతో మంది నేతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి ప్రతి మనిషికి విద్యుత్‌తో విడదీయరాని సంబంధం ఉందని తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వంలో తీసుకున్న నిర్ణయాలు పదేళ్ల పాటు విద్యుత్ సంస్థలకు స్వర్ణయుగంగా మారిందని కేటీఆర్ అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చిన 10 నెలల్లోనే కరెంట్ కోతలు మొదలయ్యాయని తెలిపారు. దానికి తోడు ఇప్పుడు కరెంట్ ఛార్జీల వాతలు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పాలకులకు విజన్ ఉంటే.. సంపద పెంచి పేదలకు పంచాలి.. కానీ.. ప్రజలపై కరెంట్ చార్జీల భారం మోపి.. సంపద పెంచుకోవాలనే ఆలోచన చేయటం దుర్మార్గమని అన్నారు. డిస్కమ్‌లంటే డిస్ట్రిబ్యూషన్ సంస్థలే తప్ప ఖజానాకు కంట్రిబ్యూషన్ చేసే కంపెనీలు కాదని సూచించారు. విద్యుత్ అంటే వ్యాపారం కాదు.. రాష్ట్ర ప్రగతిని పరుగులు పెట్టించే రథచక్రమని అన్నారు. విద్యుత్ సంస్థల బలోపేతం కోసం చేసే ఖర్చు భారం కాదని.. అది ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు.

# హైదరాబాద్‌లో పోలీస్ కుటుంబాల ఆందోళన

(మొదటి తరువాయి)

సచివాలయం ముట్టడికి యత్నించారు. 'ఏక్ పోలీస్-ఏక్ స్టేట్' విధానాన్ని అమలు చేసి తమ భర్తలకు ఒక దగ్గర డ్యూటీ చేసే అవకాశం కల్పించాలని కానిస్టేబుళ్ల భార్యలు డిమాండ్ చేశారు. అది అమలు అయ్యే వరకు మెస్ తీసివేసి ఒకే దగ్గర 3 నుంచి 5 సంవత్సరాలు పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిక్రూట్‌మెంట్ విధానంలో ప్రత్యేక బలగాలుగా కొంతమంది ఉద్యోగులను తీసుకుంటారని, బెటాలియన్ల ఉద్యోగాలు చేయడం వల్ల తాము కుటుంబాలకు దూరమవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. కానిస్టేబుల్స్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున సెక్రటేరియట్ వద్దకు చేరుకోవడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది.గత కొన్నిరోజులుగా జిల్లాల్లో కొనసాగుతున్న బెటాలియన్ పోలీస్ కుటుంబాల ఆందోళనలు హైదరాబాద్‌కు వ్యాపించాయి. బెటాలియన్ పోలీస్ కుంటుంబాల సభ్యులు సచివాలయ ముట్టడికి యత్నించారు. సెక్రటేరియట్ ముందు బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు, కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఒకే దగ్గర విధులు నిర్వర్తించేలా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ మొండి వైఖరితో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఏక్ పోలీస్ హామీ ఏమైందని ప్రభుత్వాన్ని నిలదీశారు. తమ కుటుంబ సభ్యుల బాధలను అర్థం చేసుకోవాలన్నారు. కాగా, వారిని అడ్డుకున్న పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అందరి పోలీసుల్లాగే తమ భర్తలు కూడా పరీక్షలు రాసి, ఫిజికల్ టెస్టుల్లో పాసై, 9 నెలలు కఠోర శిక్షణ తీసుకున్నవారేగా? వాళ్లకెందుకు మిగతా సివిల్, ఏఆర్ పోలీసుల్లాగా ఒకే చోట డ్యూటీలు వేయరు? వాళ్లను కట్టుకున్న పాపానికి మేమేం తప్పు చేశాం? అంటూ బాధిత బెటాలియన్ కానిస్టేబుళ్ల భార్యలు ప్రభుత్వాన్ని నిలదీసారు. 'మా భర్తలు ఏడాదికి మూడు జిల్లాలు తిరగాల్సి వస్తుంది. మేము ఎక్కడ ఉండాలి? మా బిడ్డలు ఎక్కడ చదువుకోవాలి? చేసేది పోలీసు ఉద్యోగమైనా ఈ తిరుగుడేంది?' అని ప్రశ్నించారు. పోలీసు ఉద్యోగం చేస్తున్న తమ భర్తలను తోటి పోలీసులే జీతగాండ్లలాగా చూస్తున్నారని.. పొద్దున్నే పలుగు, పారలతో గడ్డి పీకిస్తున్నారని కన్నీటి పర్యంతమయ్యారు. రాష్ట్రంలో సివిల్, ఏఆర్ పోలీసుల మాదిరిగానే బెటాలియన్ పోలీసులకు వారు కోరుకున్న జిల్లాలో కనీసం 3-5 ఏండ్లు ఒకే చోట పనిచేసే వెసులుబాటు కల్పించాలని ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు.

## సిజెఐగా జస్టిస్ ఖన్నా 11న ప్రమాణం

(మొదటి తరువాయి)

కొనసాగుతారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయమూర్తిగా పనిచేస్తున్న జస్టిస్ ఖన్నా, ప్రస్తుత సిజెఐ చంద్రచూడ్ పదవీ విరమణ తర్వాత నవంబర్ 11న ఆ పదవిని చేపట్టనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ ఇప్పటికే జస్టిస్ ఖన్నా పేరును తుదిపరి ప్రధాన న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేశారు. ప్రస్తుత న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ 65 ఏళ్ల వయసులో పదవీ విరమణ చేసిన ఒక రోజు తర్వాత, నవంబర్ 11న జస్టిస్ సంజీవ్ ఖన్నా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జస్టిస్ చంద్రచూడ్ నవంబర్ 8, 2022న సీజేఐగా బాధ్యతలు స్వీకరించారు. జస్టిస్ ఖన్నా నియామకానికి ప్రభుత్వ ఆమోదాన్ని ధృవీకరిస్తూ, కేంద్ర న్యాయ శాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్ ఎక్స్ ద్వారా ఈ విషయాన్ని ప్రకటించారు. జస్టిస్ ఖన్నా 183 రోజులు మాత్రమే సీజేఐ ఉండనున్నారు. అంటే ఆయన కేవలం ఆరు నెలలు మాత్రమే ఈ పదవిలో ఉంటారన్నమాట. అతను మే 13, 2025న పదవీ విరమణ చేయనున్నారు. మాజీ సుప్రీంకోర్టు న్యాయమూర్తి హన్స్ రాజ్ ఖన్నా మేనల్లుడు జస్టిస్ సంజీవ్ ఖన్నా జబల్‌పూర్ కేసులో ఇచ్చిన తీర్పుతో ఆయన ప్రసిద్ధి చెందాడు.

## భారత్‌లో పెట్టుబడులు పెట్టండి

(మొదటి తరువాయి)

ప్రధాని మోడీ ప్రసంగించారు. 'మేక్ ఇన్ ఇండియా' 'మేక్ ఫర్ ది వరల్డ్' చొరవలో చేరాల్సిందిగా విదేశీ పెట్టుబడిదారులను కోరారు. నైపుణ్యాలు కలిగిన భారతీయుల కోసం 20వేల నుండి 90వేలకు వీసాలను పెంచాలని జర్మనీ నిర్ణయించింది. భారత్‌లో నైపుణ్యాలు, ప్రతిభా పాటవాలు కలిగిన కార్మిక శక్తి పట్ల జర్మనీ వ్యక్తం చేసిన విశ్వాసం అద్భుతంగా, విస్మయపరిచే రీతిలో వుందని మోడీ వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ వాణిజ్యానికి, ఉత్పత్తికి భారత్ ప్రధాన కేంద్రంగా మారుతోందని అన్నారు. శక్తివంతమైన ప్రజాస్వామ్యం, జనాభా, డిమాండ్, డేటా వంటి బలమైన పునాదులపై నేడు భారత్ నిలబడి వుందని అన్నారు.

## సుందరీకరణకు ఓకే...ఇళ్ల కూల్చివేతలకు నో

(మొదటి తరువాయి)

చేపడితే తాము కరసేవ కూడా చేస్తామని స్పష్టం చేసింది. మూసీ పేదలకు మద్దతుగా ఇందిరాపార్క్ వద్ద బిజెపి చేపట్టిన ధర్నాలో కిషన్ రెడ్డి, బండి సంజయ్, ఈటెల రాజేందర్, మహేశ్వర్ రెడ్డి తదితరులు మాట్లాడారు. మూసీ ప్రాజెక్ట్‌కు లక్షన్నర కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్న వారు మూడు నెలల పాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివాసం ఉంటే ప్రాజెక్టును విరమించుకుంటానంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన సవాల్‌ను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నాం.. మూసీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజల కోసం వారి ఇళ్లలో నివాసం ఉండేందుకు మేము సిద్ధం అని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 10 నెలలు పూర్తి కావస్తోందని.. నిరుపేదలకు ఇచ్చేందుకు ఏ ఇంటికి రేవంత్ సర్కార్ శంకుస్థాపన చేయలేదని, భూమి పూజ చేయలేదని విమర్శించారు. కొత్తగా ఇవ్వకపోగా ఏండ్లుగా నివసిస్తున్న నిరుపేదల ఇండ్లను కూలుస్తోందని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని.. ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలను గారడీలుగా మార్చి మసిపూసి మారేడుకాయ చేశారన్నారు. ప్రజలను సోనియా, రాహుల్, రేవంత్ మభ్యపెట్టారని విమర్శించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు వాళ్ళు కూడా కార్పొరేషన్ ఏర్పాటు చేశారని.. ప్రజల ఇండ్లకు మార్కింగ్ వేసి ప్రజలను భయపెట్టారని తెలిపారు. కేసీఆర్ దారిలోనే రేవంత్ వెళ్తున్నారని ఆరోపించారు. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. కానీ పేదల ఇండ్లను కూలిస్తే మాత్రం ఊరుకోబోమని హెచ్చరించారు. మూసీకి ఇరువైపులా రిటైనింగ్ వాల్ సుందరీకరణ చేసుకోవాలన్నారు. మూసీ బాధితులు ఎవరైనా కాంగ్రెస్ ప్రభుత్వానికి, రేవంత్‌కు మూసీ పక్కన ఉండలేక పోతున్నామని చెప్పారా.. మా ఇండ్లు కూల్చమన్నారా. రేవంత్‌కు కలపడినట్టు ఉంది. అయితే ఆ కల లక్షన్నర కోట్లపైన అయి ఉండొచ్చు.. కానీ పేద ప్రజలకు మంచి చేయాలనేది మాత్రం కాదు అంటూ వ్యాఖ్యలు చేశారు. మూసీ బాధితులకు అండగా బీజేపీ ఉంటుందని స్పష్టం చేశారు.

## మంత్రి కొండా సురేఖకు కోర్టు మొట్టికాయ

(మొదటి తరువాయి)

ఇంకెప్పుడూ కేటీఆర్ గురించి అడ్డగోలు వ్యాఖ్యలు చేయవద్దని స్పష్టం చేసింది. మంత్రి కొండా సురేఖపై భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వేసిన పరువు నష్టం దావాపై సిటీ సివిల్ కోర్టులో విచారణ జరిగింది. కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోలను న్యూస్ ఛానళ్లు, యూట్యూబ్, సోషల్ మీడియాలో తొలగించాలని పేర్కొంది. అనంతరం తదుపరి విచారణను కోర్టు వచ్చే నెల 21కి వాయిదా వేసింది. తన పరువుకు భంగం కలిగేలా కొండా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ ఆమెపై రూ.100కోట్లకు కేటీఆర్ దావా వేసిన విషయం తెలిసిందే. గతంలోనూ కొండా సురేఖ ఇలాంటి వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఈ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించింది. అయినప్పటికీ మంత్రి కొండా సురేఖలో ఎలాంటి మార్పు రాలేదు. తన వ్యక్తిత్వ హననం చేసే విధంగా చేసే ఏ ఆరోపణలను సహించేది లేదని ఇప్పటికే కేటీఆర్ స్పష్టం చేశారు. ఇకపై తన గురించి ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారికి ఆయన ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. కేసులో కోర్టు తాజా కామెంట్లతో కేటీఆర్ కు బలం చేకూరినట్లయింది. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ ప్రజాప్రతినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చిన విషయం తెలిసిందే. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. వ్యక్తిగతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యాఖ్యలు చేశారని తెలిపారు. బహిరంగంగా అసభ్య పదజాలాన్ని చదవడం మంచిదికాదని, ఆమె చేసిన వ్యాఖ్యలను పిటిషన్‌లో పేర్కొన్నట్టు విన్నవించారు.

# కోడుమూరులో భారీగా కర్ణాటక మద్యం స్వాధీనం,వ్యక్తి అరెస్ట్



**కోడుమూరు, అక్టోబర్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కోడుమూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని కృష్ణగిరి మండలం తొగర్చేడులో గురువారం కర్నూలు ఎన్ఫోర్స్మెంట్, కోడుమూరు ఎక్సైజ్ అధికారులు మూకుమ్మడిగా దాడులు నిర్వహించారు. తొగర్చేడుకు చెందిన రామానాయుడు అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని, రూ. 55 వేలు విలువ చేసే కర్ణాటకకు చెందిన 1440 మద్యం టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ మంజుల తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అవుకులో బెల్లం ఊట ధ్వంసం



**అవుకు, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అవుకు మండలంలోని పిక్కిల్లి పల్లె తాండ మరియు కొండ నాయన పల్లి గ్రామాల అడవి ప్రాంతంలో గురువారం 10,000 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాముడు తెలిపారు. జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్ ఆదేశాల మేరకు, పిక్కిరిపల్లె తాండ మరియు కొండ నాయన పల్లి గ్రామాల అడవి ప్రాంతాల్లో నాటు సారా స్థావరాలపై తమ సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించామన్నారు.

# కడ్తాల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏసిపి



-కడ్తల్ పోలీస్ స్టేషన్ లో రికార్డులు పరిశీలిస్తున్న షాద్ నగర్ ఏ సీపీ రంగస్వామి

**(నీలగిరి ఎక్స్ ప్రెస్) కడ్తాల్ అక్టోబర్25,** కడ్తాల్ పోలీస్ స్టేషన్ ను షాద్ నగర్ ఏసీపీ రంగస్వామి శుక్రవారం సందర్శించారు అనంతరం ఏసీపీ పోలీస్ స్టేషన్‌లో రికార్డులను తనిఖీ చేసి పోలీస్ సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణ గురించి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. పోలీస్ సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ ప్రజల యొక్క సమస్యలను తొందరగా పరిష్కరించి న్యాయం చేయాలని వారు అన్నారు. సైబర్ నేరాలపై రోడ్డు భద్రత నియాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, ఎస్ఐ వరప్రసాద్ ప్రసాద్, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# హైదరాబాద్ సిడిఎం ఆఫీస్ ముట్టడి కోసం బయలుదేరిన ఆమనగల్ మున్సిపల్ కార్మికులు



**ఆమనగల్, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)** చలో హైదరాబాద్ సిడిఎం ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా ఆమనగల్ మున్సిపల్ కార్మికులు భారీగా పాల్గొన్నారు. సిఐటియు రంగారెడ్డి నాయకులు ఒగ్గరవి, హంసమ్మ, యాదమ్మ, సురేష్, శ్రీను, సుగుణమ్మ, విజయ్, గోపాల్,

# పి.ఈ.టి జ్యోతి డిప్యూటేషన్ రద్దు చేయాలి

– విజయ్ రాథోడ్



**ఆమనగల్, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఆమనగల్ మండలం జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పీఈటీగా విధులు నిర్వహిస్తున్న జ్యోతి ని డిప్యుటేషన్ పై అబ్దుల్లాపూర్ మెట్ మండలం తాటి అన్నారం పాఠశాలలో పంపడాన్ని వెంటనే రద్దు చేయాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యదర్శి విజయ్ రాథోడ్ శుక్రవారం మండల విద్యాశాఖాధికారి పాండుకి వినతిపత్రం అందజేశారు. విజయ్ రాథోడ్ మాట్లాడుతూ, పిఈటి జ్యోతి టీచర్ డిప్యుటేషన్ ద్వారా వెళ్ళడం వల్ల గిరిజన, బడుగు, బలహీన వర్గాల పేద విద్యార్థులు క్రీడల్లో రాణించలేకపోతారని, కల్వకుర్తి నియోజకవర్గ స్థాయిలో జరిగే కార్యక్రమాలకు కూడా ప్రభావం పడుతుందని తెలిపారు. డిప్యుటేషన్ల విధానాన్ని రద్దు చేసి, విద్యార్థులకు న్యాయం చేయాలని విజయరాథోడ్ కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు శ్రీను నాయక్, రాజ్ కుమార్, కిషన్ నాయల్, భద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కారుకు ప్రమాదం



**(నీలగిరి ఎక్స్‌ప్రెస్)నిజామాబాద్** ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ప్రయాణిస్తున్న కారు శనివారం సాయంత్రం ప్రమాదానికి గురైంది. హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద బీజేపీ నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న ఆమె, అదిలాబాద్‌లో సమావేశం ఉండటంతో తిరిగి కారులో బయల్దేరారు. నిజామాబాద్ జిల్లా డిచ్పల్లి సమీపంలో వెనుక నుంచి లారీ ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. అయితే అదృష్టవశాత్తు ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కు ఎటువంటి గాయాలు కాలేదు. కారు స్వల్పంగా దెబ్బతిన్నప్పటికీ ఎవరూ గాయపడకపోవడంతో కుటుంబసభ్యులు, అనుచరులు ఊపిరి పీల్చుకున్నారు.

# మృతునికి ఎమ్మెల్యే కసిరెడ్డి నివాళి



**కల్వకుర్తి, అక్టోబర్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** జంగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన జంతుక జంగయ్య (65) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈ వార్త తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే శ్రీ కసిరెడ్డి నారాయణరెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ డైరెక్టర్ పసుపుల జంగయ్యతో కలిసి జంగారెడ్డిపల్లికి చేరుకున్నారు. అక్కడ జంతుక జంగయ్య మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జంతుక జంగయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతుడి కుటుంబానికి ఐదు వేల రూపాయల తక్షణ ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట వివిధ మండలాల నాయకులు, కె ఎన్ ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్ బాబా, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, తాల్లా రవీందర్, రమేష్, ఫిరోజ్, కొండల్, ఖాదర్, ఎంగలి ప్రసాద్, శీను తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎస్. శామ్యూల్ పాల్



**కర్నూలు, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎస్. శామ్యూల్ పాల్ ను నియమిస్తూ విద్యాశాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం డీఈవోగా పని చేస్తున్న కాగిత శామ్యూల్ ను పాఠశాల విద్య డైరెక్టరేట్లో రిపోర్ట్ చేసుకోవాలని ఉత్తర్వుల్లో సూచించారు. కర్నూలు డీఈవో కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్–1గా పని చేస్తున్న శ్యామూల్ పాల్ విద్యాశాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ప్రస్థానం మొదలైంది.

# పోచంపల్లి రహదారి సమస్యపై చర్యలు కోరిన దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**మాన్సూరాబాద్, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మాన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డు పక్కన నుంచి పోచంపల్లికి పోయే రహదారి నిర్మాణంలో అడ్డంగా ఉన్న గోడ సమస్యపై ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, క్రిడ డైరెక్టర్ వినోద్ కుమార్ సింగ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. సుధీర్ రెడ్డి, పోచంపల్లి రహదారి 90 సంవత్సరాలుగా ప్రజామార్గంగా ఉన్నది మరియు ఈ ప్రాంత వాసులకు కీలక అనుసంధానంగా ఉందని తెలిపారు. అటవీశాఖ (క్రిడ) గోడ నిర్మించడం వల్ల ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, అడ్డంకులు తొలగించాలని పలుమార్లు విన్నవించినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత విభాగాల విచారణలో రహదారి నిజంగా ప్రజామార్గం అని రికార్డుల ద్వారా తెలియజేశారు. గోడ కారణంగా ప్రజామార్గం అడ్డంకిగా మారడంతో ఓఆర్ఆర్ ప్రవేశానికి ఆటంకం కలుగుతుందని వివరించారు. ప్రజా ప్రయోజనం మరియు రహదారి ఉనికికి చారిత్రక మరియు చట్టబద్ధమైన ప్రాతిపదికన, అడ్డంకిని తొలగించి రహదారిని పునరుద్ధరించడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన క్రిడ డైరెక్టర్, విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తామన్నారు.

# ఢిల్లీలో పిసిసి అధ్యక్షున్ని కలిసిన శంభుల శ్రీకాంత్ గౌడ్

-వి హెచ్ ఆర్ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొననున్న పిసిసి అధ్యక్షుడు.





**న్యూఢిల్లీ, అక్టోబర్ 25, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ను సీనియర్ కాంగ్రెస్ నాయకుడు పిసిసి రాష్ట్ర కార్యదర్శి శంభుల శ్రీకాంత్ గౌడ్ కలిశారు. మాజీ పిసిసి అధ్యక్షుడు, మాజీ ఎంపీ వి.హనుమంతరావు జీవిత చరిత్రపై ఆవిష్కరించనున్న పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొనేందుకు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఢిల్లీ వచ్చిన సందర్భంగా ఏపీ భవన్ లో శంభుల శ్రీకాంత్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన పటిష్టత కోసం పలు విషయాలను చర్చించారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కి జీవితకాలం సేవ చేస్తూ బీసీల వానిని వినిపిస్తున్న హనుమంత్ రావు పై పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రశంసల వర్షం కురిపించారు. విహెచ్ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన ఉండటం తన పూర్వజన్మ సుకృతం అని మహేష్ కుమార్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగీతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## అలంపూరు జోగులాంబ ఆలయంలో వేలంపాటల ద్వారా రికార్డు స్థాయిలో ఆదాయం

**అలంపూర్, అక్టోబర్ 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఐదో శక్తి పీఠంగా విఖ్యాతి పొందిన అలంపూరు శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన వేలంపాటల ద్వారా దేవస్థానం కి భారీ ఆదాయం సమకూరింది. ఈ వేలంపాటల ద్వారా మొత్తం మూడు కోట్ల 48 లక్షల 12 వేల రూపాయలు సేకరించగలిగారు. వేలంపాటలో వివిధ విభాగాలు పొందుపరుచగా, పూజా సామగ్రి హక్కులను మహేష్ గౌడ్ కోటి 27 లక్షల రూపాయలకు, బుక్ స్టాల్ హక్కులను ఐ వెంకటరామిరెడ్డి 22 లక్షలకు పొందారు. వాహనాలు వసూలు చేయుటకు పి సతీష్ రెడ్డి 70 లక్షలకు, చీరల వేలాన్ని మహేష్ గౌడ్ 91 లక్షలకు గెలుచుకున్నారు. అలాగే, కొబ్బరి చిప్పల హక్కులను టీ మోహన్ 12 లక్షల 30 వేలకు, వసతి గదుల హక్కులను బి రమేష్ నాయుడు 9 లక్షల 50 వేలకు దక్కించుకున్నారు. క్యాంటీన్ 9 లక్షల 12 వేల రూపాయలకు, టాయిలెట్స్ 7 లక్షల 20 వేల రూపాయలకు సుంకన్న గారు పొందారు. ఈ హక్కులు 2024, డిసెంబర్ 1 నుండి 2025, నవంబర్ 30 వరకు గడువు ఉంటాయి. వేలం పాటలో విజయం సాధించిన వారు దేవస్థానం షరతులకు లోబడి సేవలను నిర్వహించుకోవాలని ఆలయ అధికారులు తెలిపారు.

## హలో మాల చలో నాగర్ కర్నూల్ పోస్టర్ ఆవిష్కరణ



**కల్వకుర్తి, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కల్వకుర్తి మండలం నుండి మాల మహానాడు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని హలో మాల చలో నాగర్ కర్నూల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాలల ఆత్మగౌరవ సభ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈనెల 27న మధ్యాహ్నం రెండు గంటలకు నాగర్ కర్నూల్ ప్రభుత్వ బాలుర పాఠశాల ఆవరణలో ఈ సభ జరుగనుంది. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గ మాల మహానాడు నాయకులు పంబల సుధాకర్, గోరేటి శివ, బుజ్జయ్య, తాండ్ర బాలస్వామి, రాము, అల్లాజి, కేశవులు, అనంత రాములు తదితరులు పాల్గొన్నారు.

## నీలగిరి ఎక్స్‌ప్రెస్

# వార్తకు స్పందన






**-అలుగును పూడ్చిన ఇరిగేషన్ అధికారులు..**
**-బఫర్ జోన్ ,ఎఫ్ టి ఎల్ సరిహద్దులను నిర్ధారిస్తాం...**

**ఆమనగల్లు అక్టోబర్ 25, (నీలగిరి ఎక్స్‌ప్రెస్ ప్రతినిధి)**
ఆమనగల్ సురసముద్రం నీటి వృధా కథనానికి నాగర్ కర్నూల్ ఇరిగేషన్ అధికారులు స్పందించారు. కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, వెంచర్ ఓనర్లు అలుగును ధ్వంసం చేయడంతో సురసముద్రం లో ఉండాల్సిన నీరు అలుగు ద్వారా భారీగా నీరు వృధాగా పోవడం జరిగింది. ఈ విషయం నీలగిరి ఎక్స్ ప్రెస్ ప్రతినిధి దృష్టికి రావడంతో వార్తా ప్రచురించడం జరిగింది. దీంతో స్పందించిన జిల్లా ఇరిగేషన్ ఈ ఈ శ్రీకాంత్ ఆయకట్ట అలుగుకి మరమ్మతులు నిర్వహించారు. తాత్కాలిక ప్రాతిపదికన అలుగుకు మరమ్మత్తులు నిర్వహించారు. దీనితో చెరువులో నీరు నిలువ ఉండేలా తగు చర్యలు తీసుకున్నారు. అనంతరం


ఆమనగల్లు సురసముద్రం పై
భూ ఆక్రమణదారుల కన్ను !

నీలగిరి ఎక్స్ ప్రెస్ ప్రతినిధితో ఇరిగేషన్ ఈఈ మాట్లాడుతూ వర్షాకాలం కాబట్టి తాత్కాలిక ప్రాతిపదిన మరమ్మతులు చేపట్టామని, వచ్చే వేసవి కాలంలో పూర్తి స్థాయిలో నిర్మాణాన్ని చేపడతామని వివరించారు. అంతేకాకుండా త్వరలోనే ఆమనగల్లు సురసముద్రం బఫర్ జోన్ మరియు ఎఫ్టిఎల్ సూచిక బోర్డులు, సూచిక రాళ్లు అమరుస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా అలుగును ధ్వంసం చేసిన వారిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు సదరు అధికారి వివరించారు.



# ఉర్కొండ పేట బస్టాండ్ కబ్జా?

**ఉర్కొండ అక్టోబర్ 25 నీలగిరి ఎక్స్ ప్రెస్**
ఉర్కొండ మండలం ఉరుకొండ పేట గ్రామంలో బస్టాండ్ స్థలం కబ్జాకు గురవుతోంది. ఒక వ్యక్తి, తన ఇంట్లోకి వెళ్లడానికి రెండు దారులు ఉన్నప్పటికీ, ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్టాండ్ పై కబ్జా చేస్తున్నాడు. రాజకీయ నాయకుల పలుకుబడితో, బస్టాండ్ లోపల నుండి అడ్డు గోడ కట్టుకుంటున్నాడు. గతంలో ఈ బస్టాండ్ పై ఎన్నో వార్తలు వచ్చినప్పటికీ, ఎమ్మార్వో మరియు పంచాయతీ సెక్రెటరీ స్పందించలేదు. సోమవారం, 25 సెప్టెంబర్ 2023న బాలయ్య బస్టాండ్ లోపల గోడను నిర్మించడం ప్రారంభించాడు. పంచాయతీ సెక్రెటరీ హస్తం ఉందని,



అందుకే అతడు అక్రమ నిర్మాణం పై నోటీసు ఇవ్వలేదని ప్రజలు అనుకుంటున్నారు. స్థానిక నేతల అండదండలు ఉండడంతో ఈ విధంగా చేస్తున్నాడని, ఆ నేతల పూర్తి సహాయ సహకారం అందిస్తున్నట్టు కొంతమంది సమాచారం ఇస్తున్నారు. ఈ విషయం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి తెలియజేసి, ఉన్నతాధికారులను ఆదేశాలు జారీ చేసి విచారణ చేయించాలని, బస్టాండ్ కబ్జా గురైన ఎమ్మార్వో మరియు పంచాయతీ సెక్రెటరీ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఉరుకొండ మండల ప్రజలు కోరుతున్నారు.

## JK సీడ్స్ వారి JK -99 పత్తి రకం ప్రదర్శన క్షేత్రం

**అచ్చంపేట అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామంలో జెకె అగ్రిజేనటిక్స్ లిమిటెడ్ కంపెనీ వారి ఆధ్వర్యంలో పత్తి వంగడం JK -99 రకం ప్రదర్శన నిర్వహించారు. రైతు చెన్నయ్య మాట్లాడుతూ JK కంపెనీ వారి JK -99 పత్తి విత్తనం వేశానని ఈ వంగడం లో నూగు అధికంగా ఉండడం వల్ల చీడపీడలను తట్టుకోవడమే కాకుండా అధిక రోగనిరోధక శక్తిని కలిగి ఉందని అన్నారు. తాను 10 ఎకరాల్లో ప్రతి సాగు చేశానని లక్ష లోపే పెట్టుబడి అయిందని ఈ జెకె కంపెనీ వారి JK -99 రకం అధిక రోగ నిరోధక శక్తి ఉండడం వల్ల పిచికారీలు కేవలం రెండుసార్లు మాత్రమే చేశానని అన్నారు. ప్రతి చెట్టుకు దగ్గరికాపు ఉందని ప్రతి చెట్టుకు దాదాపు 70



నుంచి 80 కాయలు ఉన్నాయని ప్రతి తీయడం కూడా చాలా సులువుగా ఉందని అన్నారు. జెకె కంపెనీ టెర్రిటరీ మేనేజర్ కొంగళ్ళ మహేష్ మాట్లాడుతూ ఈ JK -99 పత్తి రకం లో గింజ శాతం అధికంగా ఉండడంవల్ల పత్తి అధిక బరువు ఉండి రైతులకు లాభాలు తెచ్చిపెడుతుందని తెలిపారు. ఈ వంగడం వాడడం వల్ల ఎకరానికి 15 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందని అన్నారు. రైతులందరూ ఈ JK -99 రకం పత్తి వంగడాన్ని రైతులందరూ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు రాజగిరి వెంకటేష్, డిస్ట్రిబ్యూటర్ గుండా అశోక్, రైతులు సత్తి, శ్రీశైలం, నాగరాజు, కేశవ్, విష్ణు,రాజు, నారాయణ, కిరణ్ పాల్గొన్నారు

## సిడిఎఫ్ నిధుల నుండి పైప్ లైన్ మరమత్తులు

**అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్): నడికూడ**
పరకాల నియోజకవర్గ కేంద్రంలో నడికూడ మండలంలో 8, 9 వ వార్డులో ని పైపులైన్ కూడుక పోవడం వలన త్రాగునీరు కొరత ఏర్పడి ప్రజలు ఇబ్బంది పరిస్థితిలో ఉండగా సిడిఎఫ్ నిధుల నుండి పైప్ లైన్ వేయడం జరిగింది. ఈ



కార్యక్రమంలో భాగంగా స్పెషల్ ఆఫీసర్ చేతన్ రెడ్డి, కార్యదర్శి సందీప్, మాజీ సర్పంచ్ ఊర రవీందర్రావు, మాజీ ఉపసర్పంచ్ కిన్నరమని, గుడిసెలు రంజిత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన టిఆర్ఎస్ఎంఏ

**-ఓటర్లుగా నమోదు కు అనుమతి ఇవ్వాలి...**



**హైదరాబాద్,అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల నిర్వహణ సంఘం (టి ఆర్ ఎ స్ ఎ మ్ ఎ) రాష్ట్ర అధ్యక్షుడు సదుల మధుసూదన్ నేతృత్వంలో ఒక ప్రతినిధి బృందం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ని కలసి ముఖ్యమైన అంశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం మరియు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లడంపై సహకారం కోరుతూ వినతి పత్రం అందించారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు కేవలం యూడైఎస్ఇ ం పోర్టల్‌లో నమోదు మరియు పాఠశాల హాజరు రిజిస్టర్‌లో పేర్ల ప్రాతిపదికనే ఓటర్లుగా నమోదు కావడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ఇతర ప్రమాణాలను విధించకుండా ఈ హక్కు కల్పించాలనే అభ్యర్థనను వ్యక్తం చేశారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు సుమారు 60% మంది విద్యార్థులకు విద్య అందిస్తూ అద్భుత ఫలితాలు సాధిస్తున్నారు. ఈ ఉపాధ్యాయులకు ఓటు హక్కు లేకపోతే అది ప్రజాస్వామ్య పరిపాలనలో ఒక లోపమని ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఈ ప్రతినిధి బృందంలో టిఆర్ఎస్ఎమ్ఎ రాష్ట్ర సలహాదారు కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి మరియు భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు బండి లక్ష్మణ్ కూడా పాల్గొన్నారు. ప్రైవేట్ పాఠశాలల ఉపాధ్యాయులకు ఎన్నికల ప్రక్రియలో న్యాయమైన ప్రాతినిధ్యం లభించడం అనివార్యమని ఈ సమావేశంలో వారు ముక్తకంఠంతో చెప్పారు.

## గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తులు పరిష్కరించాలి

**- కలెక్టర్ రంజిత్ బాషా**

**కర్నూలు, అక్టోబర్ 25(నీలగిరి ఎక్స్ ప్రెస్**
కోర్టు కేసులకు సంబంధించిన దరఖాస్తులు తప్ప, గ్రామసభల్లో వచ్చిన అన్ని ఇతర దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ ఆఫీసర్లు, డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, వచ్చే వారంలోపు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# డిజిటల్ పంట సర్వేలో మహిళా ఏఈఓల అవస్థలు

**హైదరాబాద్, అక్టోబర్ 25**
డిజిటల్ పంట సర్వేలో మహిళా అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్లు (ఏఈఓలు) అనేక సమస్యలతో బోరున విలపిస్తున్నారు. సిబ్బంది కొరత, భద్రతా సమస్యలు, అధిక పనిభారం వంటి అంశాలు ముఖ్య సమస్యలుగా మారాయి.

**భద్రతా సమస్యలు:** మహిళా ఏఈఓలు సర్వే నిర్వహణలో తమ భద్రతపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సర్వే ప్రాంతాలు సురక్షితం కాకపోవడం(నిర్మానుష్య ప్రాంతాలు)తో భద్రతను మరింత దెబ్బతీశాయి.

**సిబ్బంది కొరత:** సర్వే నిర్వహణకు అవసరమైన సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల సర్వే పనులు సమయానికి పూర్తి చేయడం సవాలుగా మారింది. ఇది పనిభారం పెరగడానికి కూడా కారణమైంది.

**అధిక పనిభారం:** సర్వే నిర్వహణతో పాటు ఇతర పనులు కూడా చేయాల్సి రావడం వల్ల ఏఈఓలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అధిక పనిభారం వారిని తీవ్ర ఒత్తిడిలోకి నెడుతోంది.

వ్యవసాయ శాఖ తీరుపై విమర్శలు: వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు సస్పెన్షన్ వంటి చర్యలు తీసుకోవడం, ఈ జీతభత్యాలు నిలిపివేయనున్నట్లు వెలువడుతున్న కథనాలతో ఏఈఓలు మరింత కష్టాల్లో పడుతున్నారు.

**శాంతియుత ఒప్పందాలు:** బుధవారం జరిగిన చర్చల్లో ఉన్నతాధికారులు హామీలు ఇచ్చినా, అమలు చేయకపోవడంతో ఏఈఓలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. సస్పెన్షన్ ఎత్తివేస్తామన్న హామీని అమలు చేయకపోవడం వారికి ఆవేదన కలిగిస్తోంది.

**నిరసనలు:** రాష్ట్రవ్యాప్తంగా ఏఈఓలు ఈ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. సస్పెన్షన్ ఎత్తివేయాలని, జీతభత్యాలు సకాలంలో విడుదల చేయాలని వారు గట్టిగా కోరుతున్నారు. తాము డి సి ఎస్ ని మాత్రమే వ్యతిరేకిస్తున్నట్లు. డి సి ఎస్ మినహా అన్ని కార్యక్రమాల్లో తాము పాల్గొన్నట్లు తమ విధులు సక్రమంగా నిర్వహించినట్లు తాము సక్రమంగా విధులు నిర్వహించడంతోనే సి ఎల్ డబ్ల్యూ ప్రక్రియ సజావుగా సాగుతుందని వారు పేర్కొంటున్నారు. ఏఈఓలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు వ్యవసాయ శాఖ తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా అసలు ప్రభుత్వం ఏ ఈ ఓ వ్యవస్థను ఎత్తివేస్తున్నారా అని అనుమానాలను సైతం రైతులు , సామాన్యులు వ్యక్తం చేస్తున్నారు .ఒక శాఖలో ఉన్నతాధికారులు వారి ఉద్యోగుల పట్ల ఇలా దయనీయంగా వ్యవహరించడం రాష్ట్ర చరిత్రలో ప్రథమం అని ప్రతిపక్షాలు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. నిన్నటికి నిన్న ఉద్యోగుల సంఘాలతో ముఖ్యమంత్రి మాట్లాడుతూ తమ ప్రభుత్వం ఉద్యోగుల పట్ల కక్షపూరితంగా వ్యవహరించబోదని, నిరసనలు తెలిపినా , ధర్నాలు చేసిన అరెస్టులు ఉండబోవని చెప్పడం కేవలం నీటి మూటలే అని తేటతెల్లమవుతున్నాయి. కేంద్ర ప్రభుత్వం డిసిఎస్ పై ఇచ్చిన మార్గదర్శకాలు ,రాష్ట్ర వ్యవసాయ శాఖ అవలంబిస్తున్న ధోరణి పూర్తి భిన్నంగా ఉన్నాయి అని తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# ఉద్యోగులు ఎదుర్కొంటున్న జీఓ 317 సమస్యను వెంటనే పరిష్కరించండి




**-317 జిఓలో స్థానికతను కూడా పరిగణలోకి తీసుకురావాలి**

**-సీఎస్ ను కోరిన ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి....**

**హైదరాబాద్, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్రంలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న జీఓ నం.317 సమస్యను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం సీఎం రేవంత్ రెడ్డిని తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మెన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు కలిసి పలు అంశాలపై చర్చించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా శుక్రవారం లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో జేఏసీ నాయకులు సీఎస్ శాంతి కుమారిని కలిసి జీఓ నెంబర్ 317పై పలు విషయాలను చర్చించారు. జీఓ 317పై పలు సందేహాలు, సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులు ఎదుర్కొంటున్న 317 సమస్యపై క్యాబినెట్ సబ్ కమిటీ వేయడం, సకాలంలోనే కమిటీ నివేదిక ఇవ్వడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మెదక్, సిద్దిపేట, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలో 317 జీఓతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారన్నారు. 317 జిఓకు సంబంధించి ఇబ్బందులు ఏ ఉద్యోగికి ఈ జీవో కింద అన్యాయం కాకుండా చర్యలు చేపట్టాలని కోరారు. 317 జిఓకు సంబంధించి ఉద్యోగుల తరపున అభ్యంతరాలను సచివాలయంలో శుక్రవారం జేఏసి ప్రతినిధులతో కలిసి లచ్చిరెడ్డి అందచేశారు. దీంతోపాటు 317 జీఓకు స్థానికతను కూడా పరిగణలోకి తీసుకోవాలని, కేబినెట్ భేటీలో తాము పేర్కొన్న అంశాలను చర్చించేలా చూడాలని వారు సిఎస్‌కు విజ్ఞప్తి చేశారు. కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికలో స్పౌజ్, మ్యూచువల్, హెల్త్ గ్రౌండ్ వాళ్లకు న్యాయం చేయాలని ఉన్నట్లుగా తెలుస్తోందన్నారు. 317 జిఓపై ఆలోచించి చాలా జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రెసిడెన్షల్ రూల్స్ అడ్డుగా ఉన్నాయని ఆయన తెలిపారు. 317 జీఓను నాడు అడ్డుకోవడంలో ఉద్యోగ సంఘాల నేతలు విఫలం అయ్యారని ఆయన ఆరోపించారు. 2018 లో జోనల్ వ్యవస్థ అవగాహన లేకుండా అంతకు ముందు ఉన్న 5, 6 జోన్ లను ఏ జోన్ కు సంభందించిన జిల్లాలను ఆ జోన్ లోనే విభజించి కొత్త జోన్స్ చెయ్యాల్సింది. కానీ అలా చేయకుండా అప్పటి 6వ జోన్ లోని కొన్ని జిల్లాలు ఉదా.. మెదక్, నిజామాబాద్, కామారెడ్డి, సిద్దిపేట ఇప్పుడున్న మల్టి జోన్ 1 కు బదలయాయించారని గుర్తు చేశారు. అదేవిధంగా జనగామ జిల్లాను ఇప్పుడున్న మల్టి జోన్ 2 కు బదలయించడం జరిగిందన్నారు. జీఓ 317లో భాగంగా ఉద్యోగులను జోనల్ వారీగా సర్దుబాటు చేసే క్రమంలో అనేక తప్పిదాలు.. అశాస్త్రీయమైన జోనల్ విభజన వల్ల చాలా సంఖ్యలో ఉద్యోగులు స్థానికత కోల్పోయారు. అంతే కాకుండా ఉద్యోగుల సీనియారిటీ మరియు పదోన్నతుల్లో చాల సమస్యలు ఏర్పడే అవకాశం తలెత్తింది. ఉద్యోగం చేసే భార్య భర్తలు వేరు వేరు ప్రాంతాలకు సర్దుబాటు చేయడం జరిగింది. ప్రభుత్వం అనుమతించిన అనారోగ్య సమస్యలు తో బాధపడే వారిని సైతం పరిగణనలోకి తీసుకోలేదు. స్థానికత కోల్పోయిన ప్రతీ ఉద్యోగిని అవసరం అయితే సూపర్ న్యూమరీ పోస్టులు క్రియేట్ చేసి అయినా వారి స్థానిక ప్రాంతాలకు సర్దుబాటు చేయాలి. భార్య, భర్త ఇద్దరు ఉద్యోగం చేసే పరిస్థితులలో ఇద్దరినీ కూడా ఒకే ప్రాంతానికి సర్దుబాటు చెయ్యాలి. అలాగే తీవ్రమైన అనారోగ్య సమస్యలు తో బాధపడే వారిని సైతం పరిగణనలోకి తీసుకుని వారి సమస్యలు కూడా పరిష్కరించాలి. కాబట్టి దీనిపై ప్రభుత్వం పూర్తి స్థాయిలో పునః పరిశీలించి పైన చెప్పినా అన్ని సమస్యల పరిష్కారం చేయాల్సింది కోరడం జరిగింది. ఒకవేళ ఖాళీలు లేకపోయినా సూపర్ న్యూమారీ పోస్టులు క్రియేట్ చేసి అందరి సమస్యలు పరిష్కరించాలని కోరడం జరిగింది.జీఓ నం.317 సమస్య ఎదుర్కొంటున్న ఉద్యోగులందరికీ న్యాయం చేయాలని కోరారు. మరోసారి ఇలాంటి పరిస్థితులు ఉద్యోగులకు రాకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల జేఏసీ నాయకులు డా.నిర్మల, హన్మంతరావు, డా.కత్తి జనార్దన్, రమేష్ పాక, దర్శన్ గౌడ్, హరికృష్ణ, వివేక్, గరిక ఉపేందర్ రావు, జె.తిరుపతి, శ్రీధర్, సుగంధిని, హేమలత, రాబర్ట్ బ్రూస్, రోహిత్ నాయక్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**వెల్దండ, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండలంలోని నారాయణపురం గ్రామంలో ఈ రోజు బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా కొనసాగింది. దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆశయాలను సాధించేందుకు కంకణబద్ధులుగా ప్రజలు ముందుకు రావాలని, దేశం సుభిక్షంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ మోదీ అడుగుజాడల్లో నడవాలని బీజేపీ నాయకులు పిలుపునిచ్చారు. నారాయణపురం గ్రామంలో ఇంటింటికీ తిరిగి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాణావతి అరుణ్, నాయక్ చిరంజీవి, నరేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**వనపర్తి అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వనపర్తి పట్టణం కే .డి .ఆర్ నగర్ 32 వ వార్డు కౌన్సిలర్ పెండేమ్ నాగన్న యాదవ్ కూతురు పెండేమ్ శ్రావణి ఈ సంవత్సరం M.B.B.S సీటు ప్రతిమా మెడికల్ కాలేజ్‌లి కరీంనగర్ లో రావడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన ఇంటి దగ్గర స్వీట్స్ శాలువాతో అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు పెండేమ్ కురుమూర్తి యాదవ్, జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, జిల్లా మీడియా కన్వీనర్ నందిమళ్ళ అశోక్, పెండేమ్ శ్రీనివాసులు యాదవ్ , జోహెబ్ హుసేన్, చిట్యాల రాము, మనోపాడు వెంకటయ్య ,మోహన్ , బొట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కైసర్ నగర్‌లో నీటి సమస్య పరిష్కారం



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం పరిధిలోని కైసర్ నగర్‌లో ముస్లిం మైనారిటీలు నెలల తరబడి ఎదుర్కొంటున్న నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి ఈ సమస్యను కమీషనర్ దృష్టికి తీసుకెళ్లి, గౌరవ మినిస్టర్ ఇంచార్జి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి ప్రత్యేక నిధుల ద్వారా బోరు వేయించేందుకు చొరవ చూపారు. ఈరోజు బోరు ప్రారంభించగా, మైనారిటీ సోదరులు హనుమంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు ఎం.డి. లాయక్, సమీర్ ఖాన్, షఫీ, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసరావు, గఫ్ఫార్, అబ్బు, రహీం, కలీం, అజయ్, వంశీ, ఆమీర్, నయీమ్, ఖలీల్ రెహమాన్, మహేష్, కాజా, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడు చారకొండ వెంకటేష్ కి అభినందనల వెల్లువ



**వెల్దండ, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యులుగా కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన చారకొండ వెంకటేష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా పలువురు నాయకులు కలుసుకున్నారు. పూల బొకే అందించి, శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సీత పెద్దయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు తక్కెళ్ళపల్లి జగన్, కటిక సురేష్, చౌదర్పల్లి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## బౌరంపేట్ ఘటన బాధిత కుటుంబానికి మనో ధైర్యం నింపిన కాంగ్రెస్ ఇంచార్జి హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బౌరంపేట్‌లో జరిగిన అమానవీయ ఘటనలో 4 సంవత్సరాల పాపపై అత్యాచారం జరగడం కలచివేసే విషయం. ఈ వార్త కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి దృష్టికి చేరింది. ఆయన ఈ రోజు రెయిన్బో హాస్పిటల్‌కి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆ కుటుంబానికి అన్ని విధాలా సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. తాను కుటుంబానికి అండగా ఉంటానని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా కృషి చేస్తానని హనుమంత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవరెడ్డి, ఎన్ఎంసి అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, 125 డివిజన్ అధ్యక్షులు ఎం.డి. లాయక్, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాసరావు, గఫ్ఫార్, అబ్బు, రహీం, కలీం, అజయ్, ఆమీర్, నయీమ్, ఖలీల్ రెహమాన్, మహేష్, కాజా తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పేరు పై ఒక మొక్క నాటుదాం




**వనపర్తి అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వనపర్తి జిల్లా కేంద్రంలోని బాలురుల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మై భారత్ మరియు నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ' తల్లి పేరుపై ఒక మొక్క నాటండి ' కార్యక్రమంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. విద్యార్థులకు డైరీలు. పెన్నులు. క్యాప్ ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా యువతి. యువకులు మై భారత్ వాలంటరీ గా పేర్లు నమోదు చేసుకోవాలని వాటి ద్వారా యువతి.యువకులకు కెరీర్ పరంగా అవకాశాలు కల్పిస్తూ. అనుభవం. ఒకరితో ఒకరికి నెట్ వర్కింగ్. నైపుణ్యాలు అభివృద్ధి చేస్తూ వికసిత్ భారత్ ఏర్పాట్లు చేయడంలో తమ వంతు సహకరించాలని కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్. విద్యార్థులు .నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఇళ్ల కూల్చివేతలపై నిరసన

**-బాధితులకు బీజేపీ మద్దతు**



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మూసి పరివాహక ప్రాంతంలోని ఇళ్ల కూల్చివేతలకు నిరసనగా ఇంద్ర పార్క్‌లో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బాధితులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత నేతృత్వంలో అన్నపూర్ణ అమ్మవారి ఆలయం నుంచి బస్సుల్లో భాగస్వాములు ధర్నా ప్రాంగణానికి చేరుకున్నారు. కార్పొరేటర్ రావుల శేషగిరి మాట్లాడుతూ, బీజేపీ పేద ప్రజలకు ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని, వారి హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. రాబోయే జీహెచ్ఎంసి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి ప్రజాస్వామ్య విలువలను రక్షిస్తుందనే నమ్మకం ప్రజల్లో పెరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పటేల్, డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్, మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్, జిల్లా ఉపాసన ఉపాధ్యక్షులు మురళీకృష్ణ, నాయకులు జగదీష్, నవీన్, మధు, శ్రీను, లక్ష్మణ్ గౌడ్, సంగమేశ్, రమాదేవి, జ్యోతి, గీతా తదితర బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## బొగ్గు,గనుల శాఖ సంప్రదింపుల సంఘం సభ్యులుగా ఎంపీ వద్దిరాజు నియమాకం



**అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
బొగ్గు,గనుల శాఖ సంప్రదింపులు శాఖ సభ్యునిగా ఎంపీ వద్దు రాజును ఎన్నిక చేశారు.ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది.ఎంపీ రవిచంద్ర పెట్రోలియం సహజ వాయువు శాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం సభ్యులుగా ఉన్న విషయం తెలిసిందే

## తెలంగాణా ఉద్యమనేత కోదండరాం ను సన్మానించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
తెలంగాణా ఉద్యమ నేత,శాసన మండలి (ఎమ్మెల్సీ)సభ్యులు ప్రొఫెసర్ ఎం. కోదండరాం ను డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు ఘనంగా సన్మానించారు. పాల్వంచ పర్యటన కు వచ్చిన కోదండరాం మండల పరిధిలోని జగన్నాధపురం పెద్దమ్మ తల్లి దేవాలయంలో పూజలు చేశారు.ఈ సందర్భంగా కొత్వాల ఆయనను దేవాలయం వద్ద ఘన స్వాగతం పలికి,శాలువా కప్పి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై.వెంకటేశ్వర్లు,బానోత్ బాలాజీ,బాదర్ల జోషి,కామాచారి తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ మండల కేంద్రానికి చెందిన దివ్యాంగులకు శుభవార్త




**అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): నర్సంపేట ఆర్సీ :-**
నెక్కొండ టిజి (ఎస్ ఆర్ టి సి) నర్సంపేట డిపో రేపు వికలాంగులకు బస్సు పాస్ రెన్యువల్ చేయుటకు ఉదయం 8:30 నుండి నుండి1:00 వరకు నెక్కొండ బస్టాండ్ లో క్యాంపు నిర్వహిస్తున్నారు. కావున వికలాంగులు అందరు సదరన్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫోటో,50 రూపాయలు తీసుకొని తప్పకుండా రాగలరు. మహిళా వికలాంగులు కూడా తప్పకుండా రెన్యువల్ చేసుకోగలరు డీలక్స్ బస్సులో హాఫ్ టికెట్ పట్టణ ప్రాంతంలో ఉచిత ప్రయాణం కలదు.సంప్రదించగల ఫోన్ నెంబర్.9989038476.

# తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన మహనీయుడు దాశరథి






**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
తెలంగాణ కవిత్వాన్ని ప్రపంచానికి చాటిన ఆదర్శప్రాయుడు మహాకవి దాశరథి అని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తెలంగాణ సాహిత్య అకాడమీ, తెలుగు భాష చైతన్య సమితి సంయుక్త ఆధ్వర్యంలో మహాకవి దాశరాథి కృష్ణమాచార్య శతజయంతి సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని తెలంగాణ ప్రభుత్వం సాహిత్య త్రైమాసిక పత్రిక " సంచికను"కళాశాల ఉప ప్రిన్సిపాల్ ఉమా, ఇతర కవుల తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలోను ఎంతో మంది కవులను స్ఫూర్తినిచ్చిన దార్శనికుడు మహాకవి దాశరథి అని అన్నారు. దాశరథి లాంటి ఉన్నత వ్యక్తిత్వం కలిగిన వ్యక్తులు నేటి తరానికి కాకుండా భావితరాలకు ఆదర్శప్రాయుడని ఆయన జీవితం దేశానికే ఆదర్శ ప్రాయమన్నారు. తెలంగాణ జాతిని జాగృతం చేసిన ప్రజాకవి దాశరథిని ఆయన కొనియాడారు. జీవితాన్ని ఆయన ను ఆదర్శంగా తీసుకొని కవులు, కళాకారులు, విద్యార్థులు, పాదదర్శకంగా మరింత సేవలందించాలని ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు. . జాతీయ స్వతంత్ర పోరాట సమయంలో నిజాం నిరంకుశ ప్రభుత్వాన్ని నిరసిస్తూ ప్రజలను తమ రచనల ద్వారా చైతన్యపరిచి తెలంగాణ ప్రాంతా విముక్తికి ఊపిరి పోసిన మహనీయుడని అన్నారు. ఆ సందర్భంలో పలుమార్లు జైలుకు వెళ్లారని తెలిపారు. పండిత కుటుంబంలో పుట్టిన దాశరథి సంస్కృతాంధ్ర, ఆంగ్లం ఉర్దూ భాషల్లో మంచి ప్రావీణ్యాన్ని కలిగి అద్భుతమైన రచనలు చేశారని చెప్పారు. అగ్నిధార, రుద్రవీణ, తిమిరంతో సమరం మహాంద్రయం అమృతాభిషేకం ఆయనను మహా కవిగా నిలబెట్టాయనీ,పద్యం,వచనం, గేయం, నాటకం, కథ అనువాదం, మున్నగు ప్రక్రియలలో ఆయన తమ రచన వ్యాసంగాన్ని కొనసాగించారనీ అన్నారు. రాష్ట్ర, కేంద్ర సాహిత్య అవార్డులతో పాటు "కళాప్రపూర్ణ" గౌరవ డాక్టరేట్ పురస్కారాలు అందుకున్నారన్నారు. వందలాది సినిమా పాటలకు ప్రాణం పోసిన దాశరథి "ఆచల్లని సముద్ర గర్భం" అనే ప్రబోధాత్మకగీతం ఎంతోమందిని ఆలోచింపజేసి ధ్రువతారల నిలిచిందని ఎస్పీ అన్నారు. దాశరథి జీవితం సాహిత్యం గురించి కళాశాల విద్యార్థులను ఉద్దేశించి దాశరథి కృష్ణమాచార్య సాహిత్యంలోని కొన్ని కవితలను వినిపించి అలరించారు. గోదారి గట్టుంది గట్టుమీద పిట్టుంది పిట్ట మనసులో ఏముంది అని మంచి మనసులు రాసిన పాటను విద్యార్థులకు పూలరంగు పూలరంగు దాని గురించి నీవు రావు నిదుర రాదు నాచిపోయే ఈ రేయి అంటూ దాశరథి కృష్ణమాచార్యులు చేసిన సాహిత్య సేవను కొనియాడారు. %చీజజ% -విద్యార్థులను గురించి ఉద్దేశిస్తూ స్వాగతం పలికిన విధానానికి వారిని అభినందించారు. చెడు అలవాట్లకి బానిసలు కాకుండా మద్యపానము ధూమపానం లాంటి అలవాట్లు చేసుకోకుండా చక్కగా కళాశాలకు వస్తూ చక్కగా చదువుకోవాలని వారు సూచించారు. వ్యాసరచన ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో తెలుగు భాషా చైతన్య సమితి అధ్యక్షుడు పి.బడేసాబ్, సాహిత్య వేత్తలు డా.నాళేశ్వరం శంకరం, డా.పెబ్బేటి మల్లికార్జున్, గంటా మనోహర్‌రెడ్డి, అర్థ చంద్రప్రకాశ్‌రెడ్డి, శ్రీమతి పాలడుగు సరోజినీదేవి, డా.రాధా కుసుమ, కళాశాల తెలుగు అధ్యాపకులు ఎజ్జుమల్లయ్య, యం.రంజిత్‌కుమార్ ఇతర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి..







**-పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్ మెంట్స్ ను స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి,**

**-రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి,**

**అక్టోబర్ 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్): పరకాల**
తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలో బస్టాండ్ కూడలి నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించి ఎమ్మార్వో కార్యాలయం ముందు విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. అనంతరం విద్య రంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 8 వేల కోట్ల దాకా ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పెండింగ్లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యార్థులకు గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యజమాన్యాలు మేము కాలేజీలు నడపలేమని బంధు నిర్వహించి దీక్షలు చేపట్టారన్నారు. ఇంత జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారి యొక్క ప్రభుత్వం ఎందుకు విద్య రంగా సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులలకు సొంత భవనాలు లేవన్నారు. అద్దె భవనాల్లో ఉండడం వలన దసరా సెలవులు అయిపోయిన తర్వాత గురుకులాలకు వెళ్తే ప్రభుత్వం ఆ అద్దె భవనాల కిరాయి చెల్లించకపోవడంతో అక్కడ ఉన్నటువంటి భవనాల యజమానులు గేట్లకు తాళాలు వేసిన పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు. ఇంత జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రానికి విద్య శాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యల పైన స్పందించి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ ను అలాగే స్కాలర్షిప్స్ ను వెంటనే విడుదల చేయాలి. అలాగే రాష్ట్రంలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి అని అన్నారు. లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు మడికొండ ప్రశాంత్, బొజ్జ హేమంత్, ఎండి ఇస్మాయిల్, బొచ్చు ఈశ్వర్, గణేష్, పవన్ కుమార్, అభిషేక్, సాయి తేజ, రాజేష్, సిద్దు, చింటూ, రమేష్, సందీప్, రాజ్ కుమార్, అనూష, ప్రవళిక, అంజలి, శిరీష, మానస, భవాని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.